| | | | |
|---|---|---|---|
| Published Date: | 21 Sep 2025 | Publication: | Praja Shakti (Telugu) [Hyderabad] |
| Journalist: | Bureau | Page No: | 2 |
| Circulation: | 24,794 | | |

# టాటా ఫ్లెక్సీ క్యాప్‌పై పెట్టుబడిదారుల మొగ్గు

**హైదరాబాద్ :** మార్కెట్ అస్థిరతల మధ్య కూడా టాటా ఫ్లెక్సీ క్యాప్, టాటా మల్టీ అసెట్ ఫండ్‌ల వైపు హైదరాబాద్ పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారని టాటా అసెట్ మేనేజ్‌మెంట్ ఫండ్ మేనేజర్ శైలేష్ జైన్ పేర్కొన్నారు. ఈ ఫండ్‌ల వైవిధ్యం, అనుకూలత వల్ల ఎక్కువమందిని ఆకర్షిస్తున్నాయన్నారు. 'ప్రస్తుత మార్కెట్ అస్థిరత, వైవిధ్యంతో సౌకర్యాన్ని కలిపే పెట్టుబడి వ్యూహాలను కోరుతోంది. లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్‌లలో డైనమిక్ కేటాయింపు ద్వారా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌లు రాబడులను అందిస్తాయి. మల్టీ అసెట్ కేటాయింపు ఫండ్‌లు ఈక్విటీలు, స్థిర ఆదాయం, బంగారం, వస్తువులలో ఎక్స్‌పోజర్‌ను వ్యాప్తి చేయడం ద్వారా స్థిరత్వాన్ని పెంచడానికి ప్రయత్నిస్తాయి' అని శైలేష్ జైన్ అన్నారు.